'స్వచ్ఛదనం-పచ్చదనం'ను విజయవంతం చేయాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 2 : జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 5 నుంచి 9 వరకు 'స్వచ్ఛదనం-పచ్చదనం'కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. ఇందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. వన మహోత్సవంలో మొక్కలు నాటే లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామానికి మండలస్థాయి అధికారిని ఏర్పాటు చేసి సెక్రటరీతో కలిసి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. నివేదికను ఎప్పటికప్పుడు ప్రత్యేక అధికారులకు పంపే విధంగా ప్లాన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, డీపీవో హరిప్రసాద్, వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి'

గార్ల, ఆగస్టు 2 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ మండల కార్యదర్శి మహేశ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు దూర ప్రాంతాల నుంచి విద్యార్థులు వస్తున్నారని, మధ్యాహ్న భోజనం లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సాయి, వాసు, ఉష, శివాని, రక్షిత, సంజన తదితరులు పాల్గొన్నారు.

'మహిళా శక్తి అభివృద్ధితోనే దేశ ప్రగతి'

పెద్దవంగర, ఆగస్టు 2 : మహిళా శక్తి అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమని, ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకెళ్లాలని డీపీఎం గడ్డం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన మండల సమైఖ్య సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ వ్యాపారవేత్తలుగా, స్వశక్తిగా ఎదగాలన్నదే ప్రభుత్వం ఆకాంక్షన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రమణాచారి, మండల సమైఖ్య అధ్యక్షురాలు రేణుక, సీసీలు జీ సుధాకర్, ఎస్ సుజాత, ఎం పద్మమ్మ, బీ సుధాకర్, ఎమ్మెస్ కార్యదర్శి భద్రమ్మ, ఎమ్మెస్ కోశాధికారి స్వాతి, ఎం ఎస్ ఏ ఆశాలత, ఆపరేటర్ అనిల్, అన్ని గ్రామాల వీవోఏలు. వీవో ఓబీ లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SSC LONG MEMO MISSING

★నేను, బాధిన వెలాంగని, తండ్రి: శ్రీనివాస్, DOB: 24-04-2003, పాఠశాల పేరు: ఫాతిమా బాలికోన్నత పాఠశాల. గత సంవత్సరం వరదల కారణంగా నేను నా Original SSC Long MEMO పోగొట్టుకోవడం జరిగింది. ఎవరికైనా దొరికితే క్రింది నంబరుకు తెలియజేయగలరు. సెల్: 8121352421, 8328388552.
NTW-000

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

తీజ్ వేడుకలు ప్రారంభం

బయ్యారం, ఆగస్టు 2 : బంజారాలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే తీజ్ వేడుకలు మండల కేంద్రంలోని శ్రీనివాసనగర్‌లో శుక్రవారం రాత్రి ప్రారంభమయ్యాయి. పెండ్లి కాని యువతులు నీటిని తీసుకవచ్చి గోధుమలను నాన పెట్టే కార్యక్రమంతో తొలి రోజు వేడుకలను ప్రారంభించారు. తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్టు

నర్సింహులపేట, ఆగస్టు 2 : గ్రామాల అభివృద్ధి కోసం పని చేసినా నేటికీ బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నామని శుక్రవారం కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం రూ. లక్షలు ఖర్చు చేశామని, వాటికి సంబంధించిన బిల్లులు నేటికీ రాలేదన్నారు. ప్రభుత్వం స్థానిక ఎన్నికల ముందు పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి, నర్సయ్య, హోలీ, సురేశ్, శంకర్ ఉన్నారు.

ఇల్లు దగ్ధం

బయ్యారం, ఆగస్టు 2 : మండలంలోని కొత్తపేటకు చెందిన దారం వీరస్వామి పని నిమిత్తం కూతురి ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో ఇంట్లోని విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంటితోపాటు ద్విచక్ర వాహనం, నిత్యవసర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి.

రాజు తండాలో డెంగీ కేసు

డోర్నకల్, ఆగస్టు 2 : డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు రాజు తండాకు చెందిన ఓ వ్యక్తికి డెంగీ బారినపడ్డాడు. శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 39మందికి వైద్య పరీక్షలు చేశారు. జ్వరం పీడితలకు మందులు అందజేశారు. దోమలు నివారణకు ఫాగింగ్, దోమలు మందు స్ప్రే చేశారు. డాక్టర్ శివ, సీహెచ్‌వో వీరబాబు, సూపర్ వైజర్ వెంకన్న, ఏఎన్‌ఎం హరిత, ఆశ వర్కర్లు, కైలా, శ్రీదేవి పాల్గొన్నారు.

చెక్ వాల్వ్ లీకేజీ

బయ్యారం, ఆగస్టు 2 : మండలంలోని కొత్తపేట గ్రామంలోని కోటగడ్డ రహదారిలో ఉన్న మిషన్ భగీరథ చెక్ వాల్వ్ లీక్ కావటంతో నీరు వృథాగా పోతోంది. మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

- బీఈడీ ట్రైనింగ్ లేని వారికి మానుకోటలో డీఈవోగా బాధ్యతలు
- ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు
- శాసన మండలిలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

శాసన మండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 2 : రాష్ట్రంలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన శాసన మండలిలో మాట్లాడారు. రాష్ట్రంలో డీఈవో పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయన్నారు. చాలా జిల్లాల్లో ఇన్‌చార్జీలు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. దీంతో పర్యవేక్షణ కరువై విద్యా వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. ప్రధానంగా మహబూబాబాద్ జిల్లాలో డీఈవోగా ఏడీకి బాధ్యతలు అప్పగించారన్నారు. ఆయనకు ఒక బీఈడీ ట్రైనింగ్ లేక పోయినాగానీ డీఈవోగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఆయన బాధ్యతారహితంగా వ్యవహరిస్తుండడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. డిప్యూటీ డీఈవోలు కూడా సరిగా లేరన్నారు. రాష్ట్రంలో 486 మందికి కేవలం 15మంది మాత్రమే రెగ్యులర్ ఎంఈవోలు ఉన్నారని తెలిపారు. మిగతా స్థానాల్లో హెచ్‌ఎంలు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. దీంతో ఆయా పాఠశాలల్లో హెచ్‌ఎంలకు బాధ్యత పెరిగి పర్యవేక్షణ కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి ప్రతిభ, నైపుణ్యం గల అధికారులను నియమించాలన్నారు. మానుకోట జిల్లాలో ఎక్కువ గిరిజన విద్యార్థులు ఉంటారని, అక్కడ ట్రైనింగ్ లేని డీఈవోను కాకుండా మంచి పరిజ్ఞానం ఉన్న వారిని నియమించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్‌రావు కోరారు.

మద్యం మత్తులో వ్యక్తి హల్‌చల్

వాటర్ ట్యాంక్‌పై నినాదాలు చేస్తున్న కుమార్

తొర్రూరు, ఆగస్టు 2 : మద్యం మత్తులో వాటర్ ట్యాంకు ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ చేసిన ఘటన తొర్రూరులో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన పప్పుల కుమార్ తొర్రూరు మండల చింతలపల్లి గ్రామానికి చెందిన తన అక్క ఇంటికి వచ్చాడు. శుక్రవారం మద్యం సేవించి తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కాడు. తనకు దళిత బంధు ఇవ్వాలని, లేకపోతే దూకుతానంటూ బెదిరించాడు. సంఘటన స్థలానికి పోలీసులు, బంధువులు వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. దీంతో స్థానికుల సాయంతో పోలీసులు అతడిని కిందకి దించారు. అనంతరం స్టేషన్‌కు తరలించి, కౌన్సెలింగ్ ఇచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుటామని ఎస్సై జగదీశ్ హెచ్చరించారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కేసముద్రం , ఆగస్టు 2 : తపాలాశాఖ ద్వారా అందించే వివిధ రకాల స్కీమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ సుచేందర్ కోరారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తపాలా జీవిత బీమా, సుకన్య సమృద్ధి యోజన, వివిధ ఖాతాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోత్ దస్రూనాయక్, హెచ్‌ఎం వీరభద్రయ్య పాల్గొన్నారు.

రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

కొత్తగూడ, ఆగస్టు 2 : రైతులు తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటల్లో దిగుబడులు పొందాలని డీఏవో అభిమన్యుడు అన్నారు. కొత్తగూడ మండలంలోని పోలారం గ్రామంలో శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతిని గమనించారు. నివారణకు చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఇమామెక్సిన్ బెంజోయోట్ 0.5గ్రాములు ఒక లీటర్ నీటికి (లేదా) స్పెనోటోరమ్ 0.5మిల్లీలీటర్ లీటర్‌నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో భూక్యా యాకూబ్, పాపావత్ వీరభద్రు, ఏఈవో రాజు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

బయ్యారం ఆగస్టు 2 : పారిశుధ్య పనులు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని గౌరారం గ్రామస్తులు సెక్రటరీ అనురాధకు శుక్రవారం వినతిపత్రం అందించారు. సొసైటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పారిశుధ్య నిర్వహణ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. భూక్యా రవి, దేవి, వెంకన్న, వజ్జా నరసింహారావు, బద్దెపూరి సాలయ్య, పూల వీరన్న, కత్తుల, వెంకటేశ్ ఉన్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

తొర్రూరు, ఆగస్టు 2 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా కమిషనర్ పట్టణంలోని 1నుంచి 16వార్డుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మురికి కాల్వల్లో దోమల నివారణకు ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ వేయించారు. హరిత శుక్రవారంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, మేనేజర్ కట్ట స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

డీసీఎం బోల్తా పడి నాలుగు పశువుల మృతి

మరిపెడ, ఆగస్టు 2 : డీసీఎం బోల్తాపడి నాలుగు పశువులు మృతి చెందిన ఘటన మండలంలోని యల్లంపేట శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రా నుంచి ఖమ్మం మీదుగా వరంగల్ రూట్‌లో 30పశువులతో వెళ్తున్న డీసీఎం వాహనం శుక్రవారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభానికి ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నాలుగు పశువులు మృతి చెందగా మరికొన్ని పశువులకు గాయాలైనట్లు తెలిపారు. గాయాలైన పశువులను తొర్రూరు గోశాలకు తరలించారు. యల్లంపేట ఏఈ(విద్యుత్) అజయ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంతోష్ తెలిపారు.

విద్యుదాఘాతానికి గురై వివాహిత మృతి

గూడూరు, ఆగస్టు 2 : విద్యుదాఘాతంతో వివాహిత మృతి చెందిన ఘటన మండలంలోని రాములుతండాలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన నూనావత్ వినోద(40) అనే వివాహిత ఇంట్లో త్రీపిన్ ప్లగ్ తీస్తున్న క్రమంలో షాక్‌కు గురై ఇంట్లోనే మృతి చెందింది.

గుండెపోటుతో ఉద్యమకారుడు మృతి

గార్ల, ఆగస్టు 2 : తెలంగాణ ఉద్యమకారుడు గార్ల పట్టణానికి చెందిన మహమ్మద్ యాకూబ్‌ఖాన్ (55) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. యాకూబ్ ఖాన్ వెల్డింగ్ వర్క్ చేస్తూ పట్టణ ప్రజలకు సుపరిచితుడిగా మంచి పేరుంది. యాకూబ్ ఖాన్ మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎస్సారెస్పీ కాల్వ పరిశీలన

దంతాలపల్లి, ఆగస్టు 2 : మండల కేంద్రం శివారులోని ఎస్సారెస్పీ 7ఎల్ ఉప కాల్వను శుక్రవారం ఈఈ సమ్మిరెడ్డి పరిశీలించారు. ఎస్సారెస్పీ డీబీఎం-60 నుంచి 7ఎల్ ఉప కాల్వ ద్వారా దంతాలపల్లి, బొడ్లాడ, కొమ్ముల వంచ చెరువులకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధ్వంసమైన ఉపకాల్వ మరమ్మతుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి

- జిల్లా సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలి
- సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాస్

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 2 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మానుకోట జిల్లా పరిధిలోని బయ్యారంలో ఉక్కు పరిశ్రమను వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఐ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్ళపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు సమస్యలపై పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎక్కువగా మానుకోట జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు. మానుకోట జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. డోర్నకల్ జంక్షన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని, కురవి వీరభద్రస్వామి ఆలయాన్ని పర్యటకంగా అభివృద్ధి చేయాలన్నారు. గుడిసెలు వేసుకుని నివాసముంటున్న వారికి ఇంటి నంబర్లు మంజూరు చేయాలన్నారు. సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయ సారథి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అజయ్ సారథి, నల్లు సుధాకర్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, పురుగు కుమార్, రేషపల్లి నవీన్‌కుమార్, సాంబలక్ష్మి, పాండురంగా పాల్గొన్నారు.

పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కలేనా..?

రైలు పట్టాలపై నడుచుకుంటూ వస్తున్న ప్రజలు

గార్ల, ఆగస్టు 2 : రాంపురం పాకాల ఏటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం ఎన్నో ఏళ్లుగా కలగానే మిగిలిపోయింది. ప్రతి యేడు వర్షకాలంలో పాకాల ఏరు ఉధృతంగా ప్రవహించడంతో రాంపురం, మద్దివంచ ప్రజలకు రాకపోకలు నిలిచిపోతాయి. అత్యవసర సమయంలో గార్లకు రావాలంటే 2కిలోమీటర్లు కాలినడకన పట్టాల వెంట నడుచుకుంటూ రావాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో ఆదమరిస్తే రైలు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం స్పందించి రాంపురం పాకాల ఏటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అర్హులైన గీత కార్మికులకు రూ.4వేల పింఛన్ ఇవ్వాలి

నర్సింహులపేటలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

నర్సింహులపేట, ఆగస్టు 2 : గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పింఛన్‌ను ఎలాంటి షరతులు లేకుండా రూ.4వేలు అందించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం అమరులయాది కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దనాగారం నుంచి మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ఆ సంఘం జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సొసైటీకి 5ఎకరాల భూమి కేటాయించాలన్నారు. ప్రమాదశాత్తు మృతి చెందిన, శాశ్వత దివ్యాంగులకు రూ.10లక్షలు అందించాలన్నారు. గాయాలపాలైన వారికి రూ.లక్ష, ద్విచక్ర వాహనాలు అందించాలన్నారు. సర్యాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న, ఉప్పలయ్య, రామన్న, వెంకటేశ్వర్లు, వీరస్వామి, సతీశ్, ఉపేందర్, రవి, వెంకన్న, భాస్కర్ పాల్గొన్నారు.

కెపాసిటర్లు బిగించుకోవాలి

తొర్రూరు, ఆగస్టు 2 : వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు రైతులందరూ తప్పనిసరిగా కెపాసిటర్లను బిగించుకోవాలని ట్రాన్స్‌కో డీఈ జీ మధుసూదన్ సూచించారు. విద్యుత్ శాఖ-పొలం బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలకు వద్దకు నేరుగా వెళ్లి రైతుల సమస్యలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. విద్యుత్ కెపాసిటర్ల బిగింపుతో కలిగే లాభాలను రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. పలువురు రైతులు మిడిల్ పోల్స్ కావాలని కోరగా వీలైనంత త్వరలో ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తొర్రూరు అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ చలపతిరావు, చిన్నవంగర అసిస్టెంట్ ఇంజినీర్ టీ యాకన్న, స్థానిక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పిల్లలతో పని చేయిస్తే కఠిన చర్యలు : ఎస్పీ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 2 : చిన్న పిల్లలతో పని చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు రాష్ట్ర పోలీస్‌శాఖ వివిధ శాఖల సహకారంతో ప్రతి ఏటా రెండు సార్లు 'ఆపరేషన్ ముస్కాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనేక మంది బాల కార్మికులను విముక్తి చేయటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం 20మంది పిల్లలను విముక్తి చేసినట్లు ఆయన తెలిపారు. బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కేసులు చేశామని ఎస్పీ తెలిపారు. చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దంతాలపల్లి, ఆగస్టు 2 : వర్షా కాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో వివేక్ రామ్ సూచించారు. ఫ్రైడే డ్రైడే సందర్భంగా మండలంలోని రేపోణి గ్రామంలో దోమల మందును పిచికారీ చేయించారు. ఎంపీవో అఫ్సర్‌పాషా, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

తొర్రూరు, ఆగస్టు 2 : ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో యూనియర్ గౌరవ అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. తొర్రూరు నుంచి మరిపెడ బంగ్లా తెలంగాణ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ నూతన కమిటీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు అగమ్యగోచరంగా తయారయ్యాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. యూనియన్ అధ్యక్షుడిగా సయ్యద్ మంజూర్, ఉపాధ్యక్షుడిగా ధర్మారం ముత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా కాంచనపల్లి మల్లేశ్, డీ వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
సిండికేట్ Syndicate

రీజినల్ ఆఫీస్-II: వరంగల్
ఇ.నెం. 1-1-3&4, VSM కాంప్లెక్స్, 3వ అంతస్తు, చైతన్యపురి కాలనీ, హన్మకొండ - 506004.

వాహనం వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ద్వారా వేలం వేయబడుతున్న దిగువ తెలిపిన వాహనం కొనుగోలు చేయుటకు ప్రజల నుండి ఆఫర్లు కోరబడుచున్నవి.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన /ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన వాహనం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన పైన తెలిపిన చిరునామా వద్ద **04.09.2024** న **ఉ. 11:00 గం.ల నుండి మ. 12:00 గం.ల** వరకు బహిరంగ వేలంలో విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర.సం.	రుణగ్రహీత పేరు	వాహనం వివరణ/ మోడల్	రిజిస్టర్డ్ నెం.	రిజర్వు ధర (రూ.లో)
1	జెరుపోతు కొమురవ్వ, భర్త: కొమురయ్య	MAHINDRA 5TON 2WH TIPPING TYRE TRAIALERS 10/2017	TS 36 T 3089	1,20,000/-
2	కత్తుల శిరీష, భర్త: రాజశేఖర్	FORCETRAXKARGOKINGSTARFM2.0 CR30001+D (4*2) BSIV	TS 26 T 5599	1,20,000/-

1. కెనరా బ్యాంక్ పేరున రిజర్వు ధరలో 10% బయానా DD (గెలుపొందని బిడ్డర్లకు వాపసుచేయబడుతుంది) మరియు ఆఫర్ లెటర్‌తో పాటు సీల్డు కొటేషన్లు కోరబడుతున్నవి. **2.** వేలం తేదీ & సమయం: శాఖ ఆవరణలో **04.09.2024** న **ఉ. 11:00 గం.ల నుండి మ. 12:00 గం.ల** వరకు. **3.** కొటేషన్ల దాఖలు కొరకు చివరి తేదీ: **03-09-2024**న సా. **5.00** గం.ల వరకు. **4.** గెలుపొందిన బిడ్డరు **03.09.2024** లోగా నగదు/DD ద్వారా ఆఫరు మొత్తాన్ని చెల్లించాలి, లేని యెడల బయానా మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఎట్టి పరిస్థితులలో వాపసు చేయబడదు. **5.** సీల్డు కొటేషన్లు దాఖలుకు ముందు వాహనం తనఖీ చేసుకొనుట మరియు తమకు తాము సంతృప్తి చెందుట కాగోరు బిడ్డర్ల బాధ్యత. **6.** కాగోరు బిడ్డరు బిడ్ దరఖాస్తుతో సహా KYC డాక్యుమెంట్లు దాఖలు చేయాలి. **7.** ఎటువంటి కారణం తెలియజేయకుండా వేలం వాయిదా వేయుట / రద్దు చేయుట లేదా నియమ నిబంధనలు మార్చుటకు ఆధీకృత అధికారి హక్కును కలిగి ఉన్నారు. **గమనిక:** ఆసక్తి గల బిడ్డరు వాహనంపై ఉన్న గ్యారేజ్ చార్జీలు, ట్యాక్స్‌లు, రిపేర్ చార్జీలు మొదలగువంటి బకాయిలను భరించాల్సి ఉంటుంది. తదుపరి వివరాలకు సంప్రదించండి: **మేనేజర్: 8332972916 / 7901618269.**

తేది: 01-08-2024, ప్రదేశం: వరంగల్ **సం./- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ సంబురాలు

డోర్నకల్